నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- మిడ్జిల్



మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన మేకల చంద్రయ్య వారం రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రయ్య మరణం కుటుంబానికి తీరని లోటు అని కుటుంబ సభ్యులు ఎవరు కూడా అధైర్యపడవద్దన్నారు. వారికి అండగా ఉంటామని ఆమె ఇచ్చి కుటుంబ సభ్యులకు హామీనిచ్చారు. అనంతరం ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధారం మల్లయ్య, వడ్ల జనార్దనచారి, మాధారం బస్వరాజు, మంగలి రమేష్, మేకల బాలయ్య, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడే మిడ్జిల్, ఊరుకొండ, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మిడ్జిల్

మిడ్జిల్, ఊర్కొండ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో ఎంపీఎస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విజయంతో చేయడానికి ఉమ్మడి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేస్తే ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మాదాసి కురుమలు రాజకీయంగా ఎదగాలి



నవ తెలంగాణ- మిడ్జిల్

మాదాసి కురుమలు, రాజకీయంగా ఎదగాలని మాదాసి కురువ సంఘం జడ్చర్ల నియోజకవర్గం నాయకులు శ్రీనివాసులు మండల నాయకులు కురుమ శంకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో,మదారి కురువ, మదాసి కురువ సంగం ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14నడా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జడ్చర్లలో మదాసి కురువ ,మదారి కురువ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభకు నిర్వహిస్తున్నట్లు ఈ సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మదాసి కురువ, మదారి కురువ అయిన మాకు వెంటనే కుల పత్రాలు జారీ చేయాలి, మదాసి కురువ, మదారి కురువ లకు కురుబ,కురుమ బిసి బి కుల పత్రాలు జారీతో చేయు కుల మార్పిడి ఆపాలి ప్రభుత్వాన్ని కోరారు. కుల ధ్రువీకరణ దరఖాస్తులను పూర్తిస్థాయిలో విచారణ చేయకుండానే అధికారులు తిరస్కరిస్తే విధానాన్ని ఆపేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కుల పత్రాలు జారీ అధికారం ఆర్డీవో స్థాయి నుండి ఎమ్మార్వో స్థాయికి బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఎల్లయ్య , మల్లయ్య, అంజయ్య, వెంకటయ్య, సూలే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీ కన్వెన్షన్ మహాసభలను ఘనంగా నిర్వహిద్దాం

- ఎంబీ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ఐపి.ఆశీర్వాదం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

గద్వాల పట్టణంలోని కేయస్ ఈవెంట్ హాల్ లో వచ్చేనెల 16 నుంచి 19 వరకు ఎంబీ కన్వెన్షన్ (మహాసభలు)ను ఘనంగా నిర్వహిద్దామని ఎంబీ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ఐపి.ఆశీర్వాదం అన్నారు. జిల్లా కేంద్రంలోని కల్వరికొండపై గురువారం ఎంబీ మహాసభలను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని ఎంబీ ఫీల్డ్ బోధకులు, చర్చ్ ప్రతినిధుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆశీర్వాదం మాట్లాడుతూ అనేక ఏళ్లుగా జరగని ఎంబీ కన్వెన్షన్ సభలను తిరిగి గద్వాల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్వాల మిస్పా,ఒలీవ, సియోను ఎంబీ సంఘాల సహకారంతో ఈ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో విశ్వాసులను ప్రోత్సహించి పాస్టర్లు, చర్చి ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈనెల 13వ తేదీన అమర చింతలో మరోసారి సన్నాహక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎంబీ కన్వెన్షన్ సభలను కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి జీకే రూపస్, సహాయ కార్యదర్శి శ్యాంరావు, కోశాధికారి టైటస్ రాజేందర్, జేవీయర్, ఎజ్రా, భూషణం, రవికుమార్, ఎంపీ ప్రవీణ్ కుమార్, మారడోనా, బీజే.పాల్, ఎస్.శ్యాం, రాజేష్, ఫిలిప్తోతోపాటు ఉమ్మడి జిల్లాలోని పాస్టర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పేరుతో ఓట్లు దండుకున్న మాజీమంత్రి



నవతెలంగాణ- హన్వాడ


గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ప్రాజెక్టుల పేరుతో రెండుసార్లు ఓట్లు దండుకున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ డీసీసీ కార్యదర్శి కృష్ణయ్య పేర్కొన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వరి పంటలు ఎండిపోయాయని మండలంలో పర్యటించడం హాస్యాస్పదమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే హడావిడి చేస్తున్నారన్నారు. గతంలో రైతులు వేసిన మొక్కజొన్న పంటలు ఎండిపోతే ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరుబావులలో నీరు లేక పంటలు ఎండిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల విషయంలో బాధపడుతున్నామన్నారు. గతంలో ఎండిపోయిన మొక్కజొన్న పంటలను ఏ ఒక్కరోజు కూడా రైతుల దగ్గరికి వెళ్లి పరిశీలించలేదన్నారు. ప్రాజెక్టులు తెస్తామని సర్వేల పేరుతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని రెండుసార్లు అధికారంలోకి వచ్చారని అన్నారు .అధికారం కోల్పోయిన తర్వాత మాజీ మంత్రి మతిభ్రమించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో సుధాకర్ సత్యం ,పలువురు పాల్గొన్నారు.



చేసిన పనులు లేవు... చేస్తామంటున్న హామీలు కరువు

ఉమ్మడి జిల్లాలో బీజేపీ పరిస్థితులు ఏటికి ఎదురీదినట్లుగా ఉంది. ఈ జిల్లాకు గతంలో బీజేపీ నాయకులు చేసిందీ లేదు. ఇక ముందు చేస్తామంటున్న హామీలు సైతం కరువు. దీంతో బీజేపీ శ్రేణులకు ప్రజలకు ఏమీ చెప్పాలో తెలియడం లేదు. ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు మాత్రం మాటల హామీలతో ప్రజలలోకి దూసుకు పోతున్నాయి. నామినేషన్ల గడువు సమీపిస్తుండటంతో నాయకులు ప్రచార కార్యక్రమాలలో మునిగి ఉన్నారు. ఈనెల 15 రాష్ట్ర ముఖ్యమంత్రి నారాయణపేటకు రానుండగా బీఆర్ఎస్ నాయకులు సైతం రాష్ట్ర నాయకులను జిల్లాకు తీసుకరావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

- బీజేపీలో నైరాష్యం
- పార్లమెంటు ఎన్నికల ప్రచారం ముమ్మరం
- ఓట్ల కోసం గ్రామాలు తిరుగుతున్న అభ్యర్థులు
- ఈనెల 15 నారాయణపేటలో సీఎం జనజాతర సభ
- బీఆర్ఎస్, బీజేపీలు సైతం ప్రచారం షురూ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉన్నపటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుంది.ముఖ్యంగా 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ వల్ల తెలంగాణలో ఒరిగిందేమి లేదనే విమర్శ లున్నాయి. ఉమ్మడి జిల్లాలో కేంద్రంలో అధికారంలో ఉండి ఏ ఒక్క ప్రాజెక్టును తీసుకరాలేదు. కేంద్రీయ, నవోదయ పాఠశాలలను ఏర్పాటు చేయలేదు.పేదలకు సొంతింటి కల నెరవేర్చలేదు. దీంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పట్ల జిల్లా ప్రజలు ఆసక్తి చూపడం లేదనే విమర్శలున్నాయి. ఇక బీఆర్ఎస్ పట్ల జిల్లా ప్రజలు మొగ్గు చూపుతున్నారు.గత పదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. రైతుబంధు, రుణమాఫీ,ఉచితవిద్యుత్, ఫించన్లు, బీమా వంటి అనేక పథకాలు అమలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా.. ఇప్పటికీ బీఆర్ఎస్‌పై జిల్లా ప్రజలకు భ్రమలు పోలేదు.సరైన నాయకులు పోటీ పడితే గెలిచే అవకాశాలు సైతం కనిపిస్తున్నాయి. ఇక కాంగ్రెస్ మాత్రం దూకుడు మీద ఉన్నది. 100 రోజుల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి,రూ.500లకే గ్యాస్ వంటి ఆరు పథకాలను అమలుచేశారు. ఇంకా రుణమాఫీ, మహిళలకు రూ.2500లు ప్రతి నెల అందజేస్తామని హామీ ఇచ్చారు.వీటిని అమలు చేయాల్సింది.వీటిని చిత్తశుద్ధి అమలు చేస్తే..వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపితే కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడికే అవుతోంది.

ప్రచారం షురూ...

ఉమ్మడి జిల్లాలో నాయకుల ప్రచారం మొదలయ్యింది. ముఖ్యంగా ఉగాది, రంజాన్ పండగలు పూర్తి కాగానే నాయకులు ప్రచారాలు హోరెత్తిస్తారు. ఈనెల 15న సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట జిల్లాకు రానున్నారు. జనజాతర సభకు వచ్చి ఎన్నికల శంఖారావం పూరిం చనున్నారు. బీఆర్ఎస్ నాయకులు సైతం ఇప్పటికే మండల, డివిజన్ కేంద్రాలలో ప్రచారం ప్రారంబించారు.మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నుంచి డీకే అరుణ, కాంగ్రెస్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో నిలవ నున్నారు. ఇక నాగర్‌కర్నూల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి,బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నుంచి పోతుగంటి భరత్ ప్రసాద్ బరిలో నిలువనున్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి



మహబూబ్ నగర్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్ల : మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులుబూరుగుపల్లి కృష్ణ యాదవ్,నరసింహారెడ్డి,కిషోర్ కుమార్,మల్లేష్ యాదవ్,వేణుగోపాల్‌రెడ్డి,రామస్వామి మేస్త్రి,రవికుమార్, కొండల్ యాదవ్, రామస్వామి,యాదయ్య,కుర్మూర్తి,రాజు,పవన్ కళ్యాణ్, దశరథం, నారాయణ, పరమేష్,అశోక్, జంగయ్య పాల్గొన్నారు.

జడ్చర్ల : మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణం లో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అవిద్య అజ్ఞానానికి, కుల వైశ్యమ్యాలే కారణమని గ్రహించిన పూలే, శూద్రవాడల్లో పాఠశాల ల ఏర్పాటు కోసం అవిరళ కృషి చేసి1848లో పూణే లో తొలి పాఠశాల ఏర్పాటు చేశామన్నారు.





మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మహాత్మ జ్యోతిబాపూలే వ జయంతి సందర్భంగా గురువారం దీవిటి పల్లి డబుల్ బెడ్ రూం అభివృద్ధి ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాలనిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దివిటీ పల్లి డబుల్ బెడ్ రూం అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కడియాల మోహన్,ఉపాధ్యక్షులు అంబదాస్ ,బస్వరాజ్ సహాయ కార్యదర్శి గడ్డామిడి గోపాల్,గిరియాదయ్ సలహాదారు వజేందర్‌రావు,శేషికుమార్, సుమన్ ,అంజనేయులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా లో ఘనంగా పూలే జయంతి నిర్వహించారు. గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు. బీసీ హాస్టల్ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటేనే తప్ప బడుగు, బలహీన వర్గాలకు సాధికారిత సాధ్యమవుతుందని యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ వెంకటేష్ అన్నారు.గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం వద్ద నున్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేష్, కె. రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. కిష్టయ్య, శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు మణ్యం,కనకమ్మ, అజయ్, సుదర్శన్,హేమంత్ కుమార్,కిష్ట్యా నాయక్,కృష్ణయ్య,శ్రీనివాసులు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్, రాములు, ఖాదరయ్య, జయంతి, కిషన్, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపా వర్మ, శ్రీనివాసఆర్య,చంద్రయ్య, రవిబాబు, బాల చంద్రుడు,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఈ సమాజంలో బ్రాహ్మణ అరాచకాలను ఆనాడే హెచ్చరించిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కే గోపాల్ అన్నారు. గురువారం. సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి నిర్వహించారు.సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధగాలన్న ,సిఐటియు టౌన్ కార్యదర్శి జి రాజ్‌కుమార్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ చారి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నర్సింలు, సీనియర్ జర్నలిస్టు ఆశన్న ,లక్ష్మన్న పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ :కేవీపీఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పాత పాలమూరు అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కురుమయ్య, టౌన్ ఉపాధ్యక్షులు వేణు,కేవీపీఎస్ సీనియర్ నాయకులు చంద్రకాంత్, గోపాల్ రాజు,జానీ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





మిడ్జిల్ : నేటి తరం యువకులు జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బాలయ్య బీజేపీ జిల్లా నాయకులు రాజేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యమ సంఘం జిల్లా నాయకులు దేవయ్య, నాయకులు బుచ్చయ్య, దేవరాజు, రాములు, నారాయణ, శ్రీనివాసులు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ మిడ్జిల్లో జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు.

హన్వాడ : మండల పరిధిలోని పెద్దదర్పల్లి గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు వెంకన్న రామస్వామి గౌడ్,బిజెపి నాయకులు రఘురాం గౌడ్ కాశీనాథ్ ,డీలర్ యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.







ఘనంగా రంజాన్ వేడుకలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిద్దామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, న్యూగంజ్ ఈద్గా దగ్గర ఏర్పాట్ల చేసిన వేదిక వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నేడు ఎంతో శుభదినం అని , ప్రజలంతా రంజాన్ పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అన్ని మతాల పండుగలను ఐక్యతకు చాటే విధంగా జరుపుకోవాలని, అందరం ఐక్యమత్యం చాటుతూ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, డికె అరుణ, శ్రీనివాస్ గౌడ్,మన్నె జీవన్ రెడ్డి,టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు ఎస్ పి వెంకటేష్, ఎపి మిథున్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, అవేజ్, పట్టణ కాంగ్రెస్అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, రాజేందర్ రెడ్డి, పీఆర్టీయు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్ల :కేంద్రంలో బాదేపల్లి, కావేరమ్మ పేట ఈద్గాలలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్లిం మైనార్టీలను కోరారు.జడ్చర్ల నియోజకవర్గం మైనార్టీలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్ల కేంద్రంలోని బాదేపల్లి కావేరమ్మ పేట ఈద్గాలలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు. యొక్క కార్యక్రమంలో మైనారిటీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





మిడ్జిల్ :మండల కేంద్రంతో పాటు వాడియాల , రాణిపేట్ ,వేముల, మసిగుండ్లపల్లి, వల్లభరవు పల్లి కంచనపల్లి,బోయిన్పల్లి, వివిధ గ్రామాలలో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతోటి రంజాన్ వేడుకలు నిర్వహించారు.ఈద్గాల దగ్గర దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు ముస్లింలుకు పవిత్ర పండుగ అయిన ఎంతో ఆప్యాయత ప్రేమతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ముస్లింలు, మహ్మద్ గౌస్, రఫీ రజాక్, జహీర్,జాంగిర్, నిస్సార్ , జాంగిర్, సోహిల్, నజీర్, బురనుద్దిన్, జబ్బర్, నబి, మాసూం బాబా, గౌస్, అలీముద్దీన్ , వివిధ గ్రామాలకు చెందిన చెందిన ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : రంజాన్ పర్వదిన వేడుకలు మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లింలందరూ మాజీదులకు వెళ్లి ప్రార్థనలు చేశారు రంజాన్ పండుగ వేళ మతాలకతీతంగా సోదర భావంతో కలిసి జరుపుకున్నారు.

వివిధ కార్యక్రమాల్లో ప్రశాంత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్



ఆత్మకూరు మున్సిపాలిటీలోని యాదగిరి శెట్టి మనుమడి డోలారోహరణ కార్యక్రమానికి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు లతా వారి 32 వివాహ వార్షికోత్సవ కార్యక్రమాలకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ శెట్టి, తూంపల్లి మహేశ్వర్ రెడ్డి ,వెంకట నరసింహా రావు ,విజయలక్ష్మి, వడ్డే మన్యం, ఈర్లదిన్నె శ్రీనివాసులు,బాలమన్యం, కొండన్న ,హరీష్ గౌడ్, నిరంజన్, పాల్గొన్నారు.

ఎం.డి జబ్బార్ కు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి



అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతిలో ఉన్న సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్‌ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గురువారం ఇంటికి చేరు కొని పరామర్శించారు. ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. ఆరోగ్యపరంగా బాగు ంటేనే ప్రజా ఉద్యమాలపై దృష్టి సాధించ గల మన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసు కోవాలని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే సహాయం చేయ డానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. డాక్టర్ జి చిన్నారెడ్డి వెంట కాంగ్రెస్ నాయ కులు బి కృష్ణ, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

దొంగతనాలతో వ్యాపారస్తులు ఆందోళన చెందవద్దు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి

నవ తెలంగాణ- పెబ్బేరు

దొంగతనాలతో వ్యాపారస్తులు ఆందోళన చెడ్డవొద్దని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి అన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి మంగళవారం అర్ధరాత్రి దొంగతనం జరిగిన షాపులను పరిశీలించి,షాపు యజమానులతో మాట్లాడారు. షాపు యజమానులకు భరోసాను కల్పిస్తూ ధైర్యంగా ఉండాలని విలువైన వస్తువులు షాపులో కాకుండా తమ ఇళ్లల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. దొంగతనం చేసిన దొంగలను వెంటనే పట్టుకునే విధంగా పోలీసులతో మాట్లాడతానని వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది డైలీ రిజిస్టర్ లను తదితర రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గం లో పెద్ద పట్టణమైన పెబ్బేరు కేంద్రంలో ఇటువంటి సంఘటనలు తరచూ జరగడం పెబ్బేరు పోలీస్ వ్యవస్థకు తీవ్రని మచ్చ అని ఈ వైఖరిని వీడి ప్రజలకు రక్షణ భరోసా కలిగించాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఇ కార్యక్రమంలో పలు దుకాణాల వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా మల్ల రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణంలోని నందిహీల్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్నికల బ్రోచర్ విడుదల చేసి మాట్లాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ స్థానం నుంచి బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవిని ఏడు నియోజకవర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. గత నవంబర్ నెలలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎలా కృషి చేశారో అంతకు రెట్టింపు గా కష్టపడి మల్లు రవి ని గెలిపించాలన్నారు. మల్లు రవి గెలుపు ఎంత ఖాయమో కేంద్రం లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం అంతే ఖాయమన్నారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టు ల పనులను పూర్తి చేసుకోవచ్చున్నారు. అదే విధంగా చిర కాలంగా వనపర్తి ప్రజలు ఎదిరి చూస్తున్న గద్వాల మాచర్ల రైల్వే పనులను పూర్తి చేసుకోవచ్చని ఆయన చెప్పారు. అంతే కాకుండా వనపర్తి జిల్లా కు ఫారెస్ట్ యూనివర్సిటీ సాధించుకోవచ్చున్నారు. కేంద్ర నిధులతో వనపర్తి సెగ్మెంట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని ఆయన చెప్పారు.గతంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలు గెలిచిన అభివృద్ధి శూన్యమన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలోనే బీఆర్ ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కనిపించే వాడని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదేళ్ళ వరకు కన్పించకుండా పోయారని ఆయన విమర్శించారు. నిత్యం ప్రజల మధ్య న ఉండే మల్లు రవి ని పార్లమెంటు మెంబర్ గెలుపుంచుకోవాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ మాదిగ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

నవతెలంగాణ వీపనగండ్ల

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగర్ల బండ తండాకు చెందిన ఎం శంకర్ నాయక్ తుంకుంట గ్రామానికి వెళ్లే సందర్భంలో, తుంకుంట నుంచి వెంకటరెడ్డి తన వ్యవసాయ పొలానికి వెళ్లే సందర్భంలో ఇరువురి బైకులు ఎదురుగా ఢీకొని గాయాలైన సంఘటన చోటుచేసుకుంది, శంకర్ నాయక్ కాలుకు తీవ్రంగా గాయం కావడంతో చికిత్స నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంకటరెడ్డి వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలించారు.

బీఆర్ఎస్ నాయకునికి మాజీమంత్రి పరామర్శ

నవతెలంగాణ -వనపర్తి



ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నరేష్ గౌడ్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రం 33వ వార్డుకు చెందిన బాధ గాని నరేష్ గౌడ్ బి.అర్. యస్ నాయ కులు ఇటీవల ప్రమాదంలో గాయ పడిన విషయం తెలుసుకున్న నిరం జన్ రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని అన్నారు. మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగలం తిరుమల్, గంధం.పరంజ్యోతి, గిరి, జోహేబ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు : ఆత్మకూరు,అమరచింత మండల కేంద్రాలలో గురువారం ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఐకేఎస్ నాయకులు రాబర్ట్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936లో ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో కొంతమంది రైతు సంఘం నాయకులతో ఏ ఐ కే ఏస్ ఆవిరి భావిఅర్భ వించి ందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి ,నరసింహ శెట్టి ,ఆంజనేయులు ,లింగన్న, భీమన్న, తిరుపతయ్య,గోవర్ధన్ ,కొండన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

అమరచింత మండల పరిధిలోని పాంరెడ్డి పల్లెలో రైతు సంఘం నాయకులు మోహన్ ఏఐకేఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, చనిపోయిన రైతులు ఆదుకో వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకే ఏస్ నాయకులు, రాజు ,శంకర్, మహేష్ ,వెంకటన్న, నాగరాజు, రఘు ,చంద్రాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే
- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి
- సామాజిక సమసమాజ నిర్మాణానికి పూలే మార్గంలో నడుద్దాం
- రాజ్యాంగం రిజర్వేషన్లను రక్షించుకుందాం
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, డాక్టర్ వంశీకృష్ణ



వనపర్తిలో..

నవతెలంగాణ- వనపర్తి

మహత్మ జ్యోతిబాపూలే మంచి ఆలోచనాపరుడు, గొప్ప సంఘసంస్కర్త అని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. మహత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.మహత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడారు. జ్యోతిరావు పూలే 1827లో మహారాష్ట్రలో సతారా జిల్లాలో జన్మించారని ఆయన చెప్పారు. ఆయన చిన్ననాటి నుండే సామాజిక దృక్పథంతో పనిచేశారన్నారు .మహాత్మ జ్యోతిరావు పూలే సనాతనం పేర ప్రజలను మోసపుచ్చడాన్ని సంస్కృతికరణ అని మహత్మ జ్యోతిరావు పూలే 150 ఏళ్ల క్రితమే హెచ్చరించారు. కానీ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ లో ఎన్నికల ప్రచారం చేస్తూ ఇండియా కూటమి సనాతనానికి వ్యతిరేకమని, తాము సనాతన ధర్మాన్ని పాటించే వారమని సెలవిచ్చారు. సనాతనమంటే శాశ్వతం అని అర్థం అన్నారు. అనాదిగా వస్తుందని వ్యవహారిక అర్థమన్నారు. మోడీ నిజంగానే సనాతన ధర్మాన్ని పాటించే వారైతే ఢిల్లీ నుంచి మోడీ బీహార్ కు పుష్పక విమానానికి ఎక్కి రావాలన్నారు. సనాతనం పేరా ప్రజలను మోసపుచ్చడాన్ని సంస్కృతికరణ అని మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. బ్రహ్మ సమాజాన్ని స్థాపించారన్నారు. ఇది ప్రధానంగా బ్రాహ్మణుల్లోని దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి ందన్నారు. అనంతరం 1873లో జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ నెలకొల్పారన్నారు.. సత్యశోధకుతో శూద్రులను, అతిశూద్రులను చైతన్యపరచాలని లక్ష్యంతో ఏర్పడిందన్నారు. తమ కష్టంతో సంపదను సృష్టించే శూద్రులు ఈరోజు గొప్ప చదువులుచదవవచ్చున్నారు. పెద్దపెద్ద ఉద్యోగాలు చేయవచ్చు. పెద్దపెద్ద పదవులను సమర్థతతో నిర్వహించవచ్చు. అయినప్పటికీ వారి సామాజిక స్పృహ శిశుప్రాయంలోనే ఉంది. పురాణాల్లో మనుస్మృతితో తన స్థానం ఏమిటో గమనించలేని స్థితిలో శూద్రులు ఉండిపోవడానికి కారణం కూడా సంస్కృతికరణపై వారికి పెరిగిన మోజే. తమకు ఆ శాస్త్రాలు నష్టాన్ని గమనించలేనంత స్థితిలోకి జారిపోవడమే దానికి కారణం. ఇదే విషయాన్ని వివరిస్తూ పూలే హెచ్చరిక చేశారు. నేడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సనాతన ధర్మ సిద్ధాంతం పేరుతో కష్టజీవులను ఏమార్చే రాజకీయాలను ఓడించి దూరం పెట్టడమే పూలేకు సరైన నివాళి అవుతుందని మహాత్మా పూలే హెచ్చరికను ఇప్పుడైనా అర్థం చేసుకుందాం. దానికి సిద్ధం అవుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు మహాత్మ జ్యోతిరావు పూలే గురించి పాట పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంధం మదన్, గట్టయ్య, ఏ రమేష్ ,జి బాలరాజ్, జి భాస్కర్ ,జి రత్నయ్య సి.పుల్లయ్య ,జీ మన్యం, ఎం మన్యం, డి దేవరాజు, బి కురుమయ్య, డి బాలరాజు,మద్దిలేటి,డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : బడుగు బలహీన దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మహత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పార్టీ వర్గాలతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు.

ఆత్మకూరు :ఆత్మకురు, ఆమరచింత మండలలో గురువారం జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమర చింత మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజేయ్ మాట్లాడుతూ.. 1928 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతార్ లో జన్మిం చారని ఆయన పేర్కొన్నారు. ఈయన కుల వివక్షత వ్యతిరే కంగా ప్రత్యక్ష పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి అరుణ్ కుమార్, నిషంత్ ,రాజు, మోషే, పెద్ద బాలరాజు, శేఖర్ ,శ్యాం, ప్రభాకర్, హనుమంతు, విజయ్, పాల్గొన్నారు.

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచెర్ల గ్రామంలో జరిగిన వేడుకలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి మచ్చెందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మాసాన్న, అజ్జ పాగా లక్ష్మణ్, మల్లికార్జున్, ఆటో రవి, మహేందర్,ఖాజన్న,విష్ణు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే సందర్భంగా పెబ్బేరు లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరుణ శ్రీ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం,సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి..అణగారిన వర్గాల ఉన్నతి కోసం కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడని కొని యాడారు.కార్యక్రమంలో వైస్-చైర్మన్ కర్రేస్వామి, మున్సి పల్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,మండల అంబేద్కర్ యువజన సంఘాలు కన్వీనర్ నంది శివశంకర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కేశపాక మహేష్ సభ్యులు సహదేవ్, ఆనంద్,పవన్,శివ,జ్యోతిరావు పూలే సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : సామాజిక సమసమాజ నిర్మాణానికి పూలే మార్గంలో ప్రతి ఒక్కరం నడుద్దామని ఏపీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, గంధం భగత్, డాక్టర్ వంశీకృష్ణలు పిలుపునిచ్చారు. కేవీపీఎస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వంశీక్రిష్ణ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కేవీపీఎస్ ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా ప్రకటించుకుని అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేయటం అభినం దనీయమన్నారు. పూలే అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని సామాజిక న్యాయం కోసం పోరాటాలు కొనసాగించాలన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలు రక్షణ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనకు సామాజిక ఉద్యామాలు నడపలన్నారు. దళిత గిరిజన బలహీన వర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. మహాత్మా జ్యోతీ రావ్ పూలే స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం సామజిక న్యాయాన్ని మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, భగత్, జిల్లా నాయకులు గంధం గట్టన్న, బీసన్న, మల్లెష్, నరసింహ,మధు,రాము,మద్దిలేటి రంజిత్, చంద్రశేఖర్, కళకారుడు, సి.నరసింహ పాల్గొన్నారు.


వనపర్తిలో..


పెబ్బేరులో..


ఆత్మకూరులో..



మత సమరస్యానికి ప్రతీక రంజాన్

- మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- వనపర్తి జిల్లా లో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు.
- ఈద్గా దగ్గర భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు
- ముస్లిం లకు ఈద్ ముబారక్ చెప్పిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి


వనపర్తి లో..

నవ తెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. జిల్లాలో ని ముస్లిం లు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపుగా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. వనపర్తి పట్టణంలో వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గరకు భారీగా తరలి వెళ్లారు. అయితే, వివిధ పార్టీ లకు చెందిన నా యకులు ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి లు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈద్గా దగ్గర ముస్లిం సోదరులను కలుసుకుని అప్యాయతతో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి కరచాలం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, చీర్ల చందర్, బీ.కృష్ణ, కిరణ్ కుమార్, సతీష్ యాదవ్, బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చురాం, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

పెబ్బేరు:పెబ్బేరు పట్టణ కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పెబ్బేర్ ఈద్గా వద్ద ప్రార్థనలను చేసి వస్తున్న ముస్లిం సోదర, సోదరీమణు లందరికి రంజాన్ శుభాకాంక్షలు ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు విజయవర్ధన్ రెడ్డి, వెంకట్రాములు యాదవ్, వెంకటేష్ సాగర్, రాములు యాదవ్, వెంకటరమణ, సత్య నారాయణ, మన్యం, సురేందర్ గౌడ్,నరేందర్,పి రవీందర్ నాయుడు,శివ సాయి,గంధం సునీల్, రాములు,వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి,దాబా సత్యనారాయణ రెడ్డి,భారత్ కుమార్, వినయ్, అంజి, రాజు గౌడ్,రాజు గౌడ్, ఆల్వాల సాయి తేజ గౌడ్, గంధం అంజి, రాము,శివ,శివ కుమార్ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు గురువారం జమే మస్జిద్ నుంచి భారీ ర్యాలీగా బయల్దేరి పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం పక్కన ఈద్గా లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈద్ నమాజు లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అఫ్సర్, (సదర్)హరున్ రషీద్, ఉమర్,మజీద్,షబ్బీర్, సిరాజ్, మైనొద్దీన్,అబ్దుల్ హుస్సేన్, కెఎం బాషా, అతీఖ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు ,అమరచింత మండల కేంద్రాలు, గ్రామాలలో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు . ఈ సం దర్భంగా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, ఈద్గా దగ్గరికి వెళ్లి మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసి రాజు, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,అరుణ్ కుమార్, ఎం.డి. రఫిక్,నాగేష్ హజ్మత్ ,జహంగీర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కౌన్సులర్, రామకృష్ణ, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, రియాజ్ అలీ ,సాధిక్ , మోషిన్, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలో జరిగిన రంజాన్ వేడుకల్లో పట్టణంలోని రాజవల్లి దర్గా దగ్గర ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అయూబ్ ఖాన్,మండల అధ్యక్షులు మహేందర్రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు విష్ణు, శేఖర్, మోసిన్ ,తౌఫిక్ ,మైనార్టీ నాయకులు మైనార్టీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

వనపర్తి : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, జాత్రూనాయక్,నాగన్న యాదవ్, ఉంగలం. తిరుమల్, నీలస్వామీ,జనంపేట.శ్రీను, జోహెబ్ హుస్సేన్, యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి, చిట్యాల.రాము, వెంకటేష్, కడెం.శేఖర్,శంకర్ నాయక్, మైనారిటీ సోదరులు గులాం హుస్సేన్, బాబమియ్య, స్టార్.రహీమ్, హరిఫ్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి పట్టణంలోని ఈద్గా మసీదు దగ్గర టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ నాగన్న యాదవ్,పార్టీ ఉపాధ్యక్షులు నీ లస్వామి లు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జానంపేట శ్రీనివాసులు, జాత్రు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి, పార్టీ నాయకులు ఎర్ర శీను, జగదీష్, వెంకటేశ్వర్లు,తోట శ్రీను తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా దగ్గర పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అఖిల పక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు ఐక్యవేదిక సభ్యునికి శుభాకాంక్షలతో పాటు ఘనంగా సన్మానించారు. ఐక్యవేదిక సభ్యుడు టీజేఎస్ ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీకి, ముస్లిం మత పెద్ద అన్వర్ మౌలానా సాబ్ కు పవిత్ర మైరూమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాగర్ కర్నూలు ఇంచార్జ్ బి. రాములు, ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎర్ర శీను, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళితర సంఘ రాష్ట్ర నాయకులు గందు శివ, నాగవరం వెంకటేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, మైనార్టీ నాయకులు వహీద్, స్టార్ రహీమ్, ఖాదర్ షా నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

మదనాపురం:మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి,అజ్జకోలు,రామన్‌పాడ్,కొత్తపల్లి, నార్సింగ పురం తదితర గ్రామాలలో గురువారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.


వనపర్తిలో ఎమ్మెల్యే..


పెబ్బేరులో..


ఆత్మకూరులో..


మదనాపురంలో..

'రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించండి'



నవతెలంగాణ-కందనూలు

కేంద్రంలోని రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు రైతాంగాన్ని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో సీఐటీ యూ కార్యాలయం దగ్గర అఖిల భారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక విధానాలు తీసుకువచ్చి భారతదేశ రైతాంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆయన దుయ్యబట్టారు. అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న ఏర్పాటయిందని కిసాన్ సభ భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నదన్నారు. బ్రిటిష్ కాలం నుండే భారత రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని భారత దేశంలోనే ఏకైక అతిపెద్ద రైతు సంఘంగా విరాజిల్లుతుందన్నారు. ప్రస్తుతం దేశంలోని రైతాం గం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయారని దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే రైతులను సర్వనాశనం చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభు త్వం పూనుకున్నదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాల న్నారు. దేశంలో రైతు కార్మిక ప్రజా రంగాలకు సైతం నిర్వీర్యం చేస్తూ విద్యారం గాన్ని సైతం కాషాయకారణ చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరే ట్లకు అప్పగిస్తున్నారని బీజేపీని ఓడించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమవు తుందన్నారు. దేశ మొత్తంగా రైతాంగానికి ఉన్న హక్కులను ఏక కాలంలో మాఫీ చేయాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.పర్వతాలు, అశోక్, రైతు సంఘం నాయకులు నరేందర్ రెడ్డి, కృష్ణమ్మ, సత్యం, డి.శ్రీనివాసులు, కాశన్న పాల్గొన్నారు.

టెట్ ఫీజు తగ్గించాలి : ఎన్‌పీఆర్‌డీ

కందనూలు : వికలాంగులకు టేట్ పరీక్షలో ఫీజు రాయితీ కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పేపర్-1, పేపర్-2కు దరఖాస్తు చేసే ఫీజులో వికలాంగులకు రాయితీ కల్పించారని ఇప్పుడు మాత్రం ఎలాంటి రాయితీ ఇవ్వలేదన్నారు. ఒక్కో పేపర్‌కు పరీక్ష రాయటానికి పరీక్ష ఫీజు వెయ్యి రూపాయలు నిర్ణయించడం వికలాంగులకు పెద్ద భారంగా మారిందన్నారు. రెండు పేపర్లు పరీక్ష రాస్తే రూ.2వేలు పరీక్ష ఫీజు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని వికలాంగులకు పరీక్ష ఫీజులో రాయితీ కల్పించాలని కోరారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని డీఈడీ, బీఈడీ పూర్తిచేసి టీచర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న వికలాంగులకు ఇంతటి భారీ ఫీజులు పెట్టడం ఇబ్బందికరమన్నారు. వికలాంగుల్లో నూటికి 98శాతం నిరుపేద దిగువ మధ్యతరగతికి చెందిన వారన్నారు. ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజు వికలాంగులకు పూర్తిగా రద్దు చేసిన నష్టం లేదన్నారు.

నేడు ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి రాక

వంగూరు : మండలంలోని డిండి చింతపల్లి నుండి పలు గ్రామాలను సందర్శించు కుంటూ రోడ్ షో కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండితు రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 13న ఎంపి ఎలక్షన్ ఉన్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి వంగూరు మండలాన్ని రోడ్ షో ద్వారా సందర్శిస్తున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఉప్పునుంతల : అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారు జామున చింతపల్లి రోడ్డు మార్గంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్న రంగంపేట గ్రామానికి చెందిన డ్రైవర్ కుందేళ్ళ శ్రీకృష్ణ ట్రాక్టర్‌ను కానిస్టేబుల్ రమేష్ పట్టు కున్నారు. కంసాన్పల్లికి చెందిన కొట్టె జంగయ్య ఓనర్‌గా గుర్తించి ఇద్దరిపై కేసులో నమోదు చేశారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద మరో ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమ్రాబాద్ మండలం తెలుగుపల్లి గ్రామానికి చెందిన గుడిగెమ్మల ఉదయ్ కుమార్‌పై కూడా కేసు నమోదు చేశారు. లింగాల మండలం సురాపూర్‌కి చెందిన పిట్ల కురుమూర్తికి చెందిన ట్రాక్టర్‌ను కస్తూర్బా పాఠశాల వద్ద పట్టుకొని ఏలాంటి అనుమతులు లేకపోవడంతో కేసు నమోదు చేశారు. మూడు ట్రాక్టర్స్‌పై ఎస్ఐ లెనిన్ కేసులో నమోదు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి..

ఊరుకొండ : మండలంలోని రాచాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాల్యా తండాకు చెందిన రాఖీ నాయక్(24) గత కొన్ని రోజుల క్రితం కల్వకుర్తి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఊరుకొండ మండల పరిధిలోని రాచాల పల్లి తండాకు చెందిన రాఖి నాయక్ ద్విచక్ర వాహనంపై తన పెళ్లి పనుల నిమిత్తం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్టడంతో తలకు తీరమైన గాయాలయ్యాయి. గాయపడ్డ రాఖీ నాయక్‌ను వెల్దండ యెన్నం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాఖీ నాయక్ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు వారు తెలిపారు.

10 లీటర్ల నాటుసారా పట్టివేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోల్ గ్రామ శివారులో టీవీఎస్ ఎక్సెల్ బండిపై అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మండ ల పరిధిలోని కల్వకోలు శివారులో అక్రమంగా నాటుసారాను టీవీఎస్ ఎక్సెల్ బండిపై తరలిస్తున్న విషయం తెలుసుకున్న తన ఎక్సైజ్ సిబ్బందితో కలసి కాపు కాసి 10 లీటర్ల నాటుసారాను, టీవీఎస్ ఎక్సెల్ బండిని పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొల్లాపూర్ సిఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ కానిస్టేబుల్ మహేష్, నార్యా నాయక్‌లున్నారు.



కబడ్డీ ఆడిన మంత్రి జూపల్లి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్లలో ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు కబడ్డీని తిలకించారు. అనంతరం మంత్రి కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులతో కలసి కబడ్డి ఆడి చూపరులను ఆకర్షితులను చేశారు. ఈ కబడ్డీలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ తాను చిన్నప్పుడు ఆడిన కాబట్టి ఆట గుర్తు వచ్చిందన్నారు. నా తోటి కాంగ్రెస్ నాయకులతో కాబట్టి ఆడడం నాకు ఎంతో సంతోషానిచ్చిందన్నారు. అలాగే ఉగాది శుభాకాంక్షలు ప్రజలందరికీ, క్రీడాకారులకు, రాజకీయ నాయకులకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి : మంత్రి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నేటి యువత తమకున్న సమయాన్ని క్రీడల్లో మక్కువ పెంచుకొని రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలని, అదేవిధంగా శరీర దారుఢ్యాన్ని కూడ పెంపొందించుకోవాలని ఎక్సైజ్, సాంస్కృతిక పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు యువతకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెన్నచర్లలో ఉగాది పండుగను పురస్కరించుకొని గత మూడు రోజుల నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలు గత మూడు రోజులుగా కొనసాగాయి. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథుడుగా పాల్గొన్నారు. మూడవరోజు సాయంత్రం వరకు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితగా కొనసాగాయి. మంత్రి, ఎంపీపీ, పలువురు రాజకీయ నాయకులు కాబట్టి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని వారు యువతకు సూచించారు. అనంతరం కబడ్డీ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, మంత్రి, ఎంపీపీ బహుమతులను, నగదును అందజేశారు. మొదటి బహుమతి నాగర్‌కర్నూల్ టీం సభ్యులకు టోర్నమెంట్ కప్పు రూ.20 వేలు నగదును, రెండవ బహుమతి వెన్నచర్ల టీం సభ్యులకు రూ.15వేలు నగదు, టోర్నమెంట్ కప్పు, మూడవ బహుమతి నాగర్‌కర్నూల్ మిషన్ టీం సభ్యులకు రూ.10వేలు, నగదు, టోర్నమెంట్ కప్పు, నాలుగవ బహుమతి పెద్ద ముద్దునూర్ టీం సభ్యులకు రూ.5వేలు నగదును, టోర్నమెంట్ కప్పు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ప్రచార కమిటీ చైర్మన్ పసుపులో నరసింహ, జూపల్లి ప్రత్యేక ఫోటోగ్రాఫర్ శివ, పెద్దకొత్తపల్లి జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, పెద్దకొత్తపల్లి సింగిల్ వింటూ అధ్యక్షులు, శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో, విండో మాజీ చైర్మన్ డి.బాలస్వామి, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి.రవికుమార్, మంతటి సర్పంచ్ నాగన్న, గ్రామ ఉపసర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డి గోపుల పర్వతాలు, నక్కలపల్లి డిప్యూటీ సర్పంచ్ మేకల మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీధర్ రెడ్డి, వి.బాలింగ చారీ, బైరాముడు, జంగం పెద్ద నాగరాజు, వంగూరి రాంప్రసాద్, డి.రవికుమార్, జి.ఎల్లయ్య, వి.రామకృష్ణ, వంగూరి స్వామి, వి.కార్తీక్, వి.స్వామి జి.నాగేంద్రం, శ్రీనివాస్ యాదవ్, సతిపాల మోహన్, బొల్లె ఈశ్వరయ్య, ఎండి.నిరంజన్, ఎండి.సలీమ్, ఎండి.ఇంతియాజ్, ఎండి.ఖాజా, జెట్టి కుర్మయ్య, వి.తిరుపతయ్య, ఓర్స్ చిన్న సుల్తాన్, ముచ్చపోతు శంకర్, ఇరుగుదిండ్ల మల్లేష్, బై సాయి, చెట్ల వీరాస్వామి, మద్దని గట్టయ్య, మొట్టే శేఖర్ పాల్గొన్నారు.



ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం, టీఎస్ యూటీఎఫ్, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అంతటి కాశన్న, సీఐటీయూ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, ట్రాన్స్ పోర్టు యూనియన్ నాయకులు రాజు, శ్రీశైలం, వెంకటేష్, వెంకటయ్య, కృష్ణయ్య, బాలస్వామి, యాదయ్య, రమణ, విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వెంకటశెట్టి, సాయి రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాసులు, బాలస్వామి, నరసింహ గౌడ్, బుచ్చన్న, కృష్ణయ్య, బాలస్వామి రావు, పోల శ్రీనివాసులు, విశ్రాంత ఉద్యోగస్తులు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షులు సి.తిరుపతయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామకృష్ణ, జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ ఎస్.చంద్రమోహన్ రెడ్డి, తాడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కుర్మయ్య, డి.శేషగిరి, నాయకులు కృష్ణమోహన్, కోటేష్, సింగోటం, కృష్ణ, ఆర్.సత్యం, లక్ష్మణ్, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షుడు కందికొండ మోహన్, వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్, కల్వకోలు మద్దిలేటి పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ కావేరి, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, సీఐటీయూ నాయకులు తిమ్మస్వామి, గోవిందు, పెంటయ్య, శ్రీనివాసులు, చందు, మహిళా సంఘం నాయకురాలు గోవిందమ్మ, ప్రమీల, సురేషు, కుర్మయ్య, చిన్నమ్మ పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అంతారం, యాదిరెడ్డిపల్లి, అల్లాపూర్ గ్రామాల్లో అంబేద్కర్ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వ్యవసాయ కార్మిక సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, డీహెచ్‌పీఎస్, బీఎంపీ వివిధ సంఘాల నాయకులు సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య, గడ్డం విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాశన్న, స్వేరోస్ నాయకులు రాజు, భీమయ్య, సైదులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వీరయ్య, సైదులు, మహిళా సంఘం సభ్యులు, చిన్నారులు వైష్ణవి, మనిషా, అంజి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర, జై భీమ్ దీక్ష జిల్లా అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో డీటీయూ జిల్లా కన్వీనర్ కొంగరి జానయ్య, డీటీయూ జిల్లా 2వ కో-కన్వీనర్ కూరాకుల ఆంజనేయులు, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ బోనాసి విష్ణు, క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్, ఈజీఎస్ ఏపీవోలు చంద్ర సిద్దార్థ, సత్యం, బీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, పాలెం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్, తిమ్మాజిపేట మండల ఎంఈఓ శ్రీనివాసులు, వట్టెం హై స్కూల్ హెడ్మాస్టర్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు భాస్కర్ గౌడ్, సైదులు, సాయిబాబ పంచాయతీరాజ్ విలేజ్ సెక్రటరీ పర్వతాలు, చరణ్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో గురువారం డాక్టర్ ఖాదర్ చంద్రశేఖర ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ గ్రహీత, కవి గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్, మలకూరి బాలస్వామి, రాములు, తిరుపతయ్య , నరసింహ, జగదీష్ ,విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో గురువారం జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ విగ్రహాలకు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, పోల్కంపల్లి శ్రీనివాసులు, ఆక్కీ ఎల్లా గౌడ్, సుంకర్ శెట్టి, జనార్ధన్, హమీద్, కొమ్ము స్వామి, లట్టుపల్లి సాయిలు, జంపుల సైదులు, హనుమంతు, మాడుగుల స్వామి, పిట్టల గెల్వయ్య, బండమీది సత్యనారాయణ, జంపుల సురేష్, భాష మోని అంజయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పట్టణంలో పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ మున్సిపల్ చైర్మన్ సత్యం మాజీ చైర్మన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు పూలే జయంతిని జరుపుకున్నారు. సీఐటీయూ భవన్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, నెహ్రూ ప్రసాద్ తదితరులున్నారు.

ఊరుకొండ : మండల పరిధిలోని గుడిగానపల్లిలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టైగర్ జంగయ్య గ్రామ మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య మరి మరియు జంగమ జంగయ్య, వార్డ్ మెంబర్ అలివేలు ఇద్దయ్య శ్రీపతి, కృష్ణారెడ్డి, రమేష్, వెంకటేష్, కలమ, అలివేలు, వెంకటమ్మ ఎల్లమ్మ, సుజాత, శేఖర్, బాలస్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

నవ తెలంగాణ-కందనూలు

ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్‌ను భక్తిశ్రద్ధల మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ప్రత్యేక నమాజును గావించారు. ఈ సందర్భంగా జామీయా నిజామీయాకు చెందిన ఆలిం, జామియా మస్జిద్ ఖతీబ్ హఫీజ్ షాకీర్ సిద్దిఖీ, హాఫీజ్ మహబూబ్ అలీలు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి ఈద్గా వద్దకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేశ్వర్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు, అనధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు వారు ముస్లింల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అనాదిగా ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసి ముస్లింలకు సహకరించిన మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిలకు వక్ఫ్ కాంప్లెక్స్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జామియా మస్జిద్ అధ్యక్షుడు జైనులబొద్దిన్, వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో వున్నా ఈద్గా వద్ద గురువారం జరిగిన రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్ధనలను పురస్కరించుకొని ఇమామ్ రషీద్ సందేశం ఇచ్చారు. వందలాదిమంది ముస్లిం సోదరులు ప్రార్థనలకు హాజరయ్యారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ గౌడ్, స్వామి, కొత్త వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, బహదూర్, బాలరాజ్, లక్ష్మీనారాయణ, బెన్ని, తదితరులు వున్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గురువారం ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ ముస్లింలకు జ్ఞాన తృష్ణను కలిగించేదిగా వారు అభివర్ణించారు. ముస్లిం సోదరులు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ప్రారంభించి రంజాన్ పవిత్ర మాసాన్ని పాటించడం ఎంతో గొప్ప విషయమన్నారు.

బిజినేపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారు భక్తిశ్రద్ధలతో తమ ఆరాధ దేవుని ప్రార్థనలు చేసి ఉత్సవాలను జరుపుకున్నారు. అదేవిధంగా గుడ్లనర్వలో కూడా



ముస్లిం సోదరులు రంజాన్ ఉత్సవాలను నిర్వహించి గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తమ దేవుని ప్రార్థించారు. కార్యక్రమంలో గుడ్లనర్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈద్ ముబారక్ చెప్పారు. పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే ముస్లింలకు ఈద్ ముబారక్ చెప్పారు. అనంతరం పలువురు ముస్లిం నాయకులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, శానవాజ్ ఖాన్ తదితర నాయకులున్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మరికల్‌లో గురువారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ముస్లిం సోదరులను ఆలింగనం తీసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో ఖాజా, మాజీ వాడు మెంబర్లు కోల్లే ఈశ్వర్, ముస్లిం సోదరులు ఉన్నారు. అలాగే పెద్ద కొత్తపల్లి, వెన్నచర్ల, చంద్రకల్, పెద్ద కార్వాముల, ముష్టి పల్లి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఊరుకొండ : సర్వసమాన సమానత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ముస్లిం సోదర సోదరీమణులకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని జకినాలపల్లి మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు అనిల్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముస్లిం కుల పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని జకినాలపల్లి, రామ్‌రెడ్డి పల్లి, రాచాలపల్లి, ఊరుకొండ పేట, నర్సంపల్లి, జరగబోయినపల్లి, మాదారం తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులంతా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ముస్లిం కుల పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి ముస్లిం సోదరులను తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. కార్యక్రమంలో ఊరుకొండ గ్రామ ముస్లిం సోదరులు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం అకస్మికంగా తనిఖీ చేసి ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సౌకర్యాలతో పాటు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో డాక్టర్లకు సంబంధించి హాజరు పట్టిక పరిశీలిస్తే ప్రధాన డాక్టర్లకు సంబంధించి హాజరు సక్రమంగా లేదని, ఇలా అయితే ఎలా అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.

నారమ్మ-చంద్రయ్యలకు ఘన సన్మానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఉగాది పండుగ సందర్భంగా వెన్నచర్ల గ్రామంలో నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో గెలుపు కోసం ప్రతిభ కనపరిచి వెన్నచర్ల గ్రామానికి చెందిన లింగస్వామి ఇటీవల ఆర్మీ లో సెలెక్ట్ అయి జాబు వచ్చింది. ఆటల్లో ప్రతిభ కనబరుస్తూ తన శరీర దారుఢ్యాన్ని, మేధస్సును పెంపొందించుకొని ఆర్మీ జాబులో జాబు సంపాదించినందుకు, తల్లిదండ్రుల, గ్రామ పేరు నిలబెట్టిన మద్దని లింగస్వామి తల్లిదండ్రులైన మద్దని నారమ్మ-చంద్రయ్య లను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, ఎంపీటీసీ రవికుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, నక్కలపల్లి మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, బాలింగాచారి తదితరులు శాలువాలతో సన్మానించారు. టోర్నమెంటు జడ్జిమెంట్ నిర్వాహకులు..పి.ఈ.టిలుడి. సుభాషిణి,వినయ్ కుమార్, యాదగిరి,వంగూరి రమేష్, పి ఈ టి లను ఆర్గనైజ్ టీం సభ్యులందరిని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమారు, ముచ్చబోతు శంకర్ బీరం భాస్కర్ రెడ్డి, జమ్ముల శ్రీధర్ ,కార్తీక్, పెద్ద నాగరాజు, వంగూరి రాంప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీధర్ రెడ్డి ,జంగం పెద్ద నాగరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీల ట్రాక్టర్ బోల్తా

- 15 మందికి గాయాలు

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం పరిధిలోని కాంసానిపల్లిలో ఘోర ప్రమాదం జరిగింది. ఉపాధి కూలీలతో వెళ్లి ఉపాధి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్లో 18మంది మహిళలు, పురుషులు ఉపాధి కూలీలు ఉండగా ముగ్గురు క్షేమంగా బయటపడగా 15 మందికి తీవ్ర గాయాలు అయినా ఈ ఘటన రంజాన్ పర్వదిన పండుగ నాడు గురువారం చోటు చసుకుంది. స్థానికులు గ్రామస్తులు వివరాల ప్రకారం.. ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామ పరిధిలో ఉపాధి హమీ కూలీల పనులకు అదే గ్రామానికి చెందిన గడ్డం పద్మ వ్యవసాయ పొలంలో లేవలిగ్ పనులు చేసి ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ యజమాని కొట్టే అంజనేయులు ట్రాక్టర్ నడుపుతుండగా ఒక్కసారిగా బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. అనంతరం గాయాల పాలైన ఉపాధి కూలీలను అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని గాయాలైన ఉపాధి కూలీలను పరామర్శించారు. డాక్టర్ వృత్తిగా స్వయంగా ఉపాధి కూలీలకు వైద్యం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మోపతయ్య, మండలా ఆధికారి ఎంపీఓ నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేష్ బాధితులను పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఉపాధి కూలీలా కుటుంబ సభ్యులు వచ్చి బాధితులను పరామర్శించారు. ఉపాధి కూలీలు మెరుగైన పూర్తి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయపడిన వారూ.. పాతుకుల వెంకటమ్మ, మాచర్ల జంగమ్మ, కాంపల్లి నిరంజనమ్మ, మాచర్ల పార్వతమ్మ, మాచర్ల జంగయ్య, కలమండల లక్ష్మి, చింతల లక్ష్మమ్మ, కాంపల్లి శంకరయ్య, ఎల్లపాకుల జ్యోతి, కలమండల కిష్టయ్య, కుందేటి చిట్టెమ్మ, కుందేటి చిట్టెమ్మ, కలమండలి మణెమ్మ, కొట్టే అలివేల, కలమండలి కృష్ణవేణి ఉపాధి పనులు ముగించుకొని వస్తుండగా గాయపడిన కూలీలు, రంజాన్ పర్వదినా సందర్భంగా ఉపాధి కూలీలతో పని చేపించడం ఏంటి అని ప్రజా సంఘాలు, కుటుంబ సభ్యులు సంబంధిత శాఖ అధికారులను తీవ్రంగా ఖండిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు ఎల్.దేశ్యా నాయక్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చింతల ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, శివ రాములు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని ఉపాధి కూలీలను పరామర్శించారు. ఉపాధి కూలీలకు మెరుగైన వైద్యంతో పాటు, బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4
నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
గద్వాల, నారాయణపేట
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

విద్యుత్ లైట్లు వెలిగాకపోవటంతో అంధకారంలో గ్రామం



నవ తెలంగాణ- ఊట్కూర్

రెండు రోజుల నుండి అంధకారంలో గ్రామం ఉన్న సంఘటన మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి గత రెండు రోజుల నుండి గ్రామంలోని మెయిన్ రోడ్ గ్రామంలో 6, 7, 8, 9 వాడులలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగకపోవటంతో గ్రామంలోని సగం గ్రామం అంధకారంగా మారిపో యాని గ్రామస్తులు వాబోతున్నారు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు రెండు రోజులవుతున్న నేటి వరకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో బయటికి బజార్ కి వెళ్ళాలన్నా అంధకారం ఏర్పడడంతో చిన్నారులు ముసలి వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట చీకటి ఉండడంతో విష పురుగులు సంచరించే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు సంబంధిత విద్యుత్ శాఖ లైన్ మే న్ గ్రామానికి సరిగా రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాబోతున్నారు గ్రామానికి నిత్యం వచ్చి విద్యుత్ సమస్య ఏమైనా ఉంటే సరి చేయాల్సింది పోయి గ్రామానికి సరిగ్గా రావడంలేదని విద్యుత్ శాఖ లైన్ మే న్ ఆరోపణలు ఉన్నాయి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే ఈ సమస్య ఉండేది కాదని గ్రామస్తులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ దీపాలను వెలిగేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవ తెలంగాణ -నారాయణపేట రూరల్

జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో నారాయణపేట నియోజకవర్గంలో మొదటి బీఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ నాగరాజు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీలో తనకు సరైన గుర్తింపు పార్టీలో ఇవ్వకపోవడంతో మనోవేదన చెంది గతంలో తెలంగాణ ఉద్యమంలో సుపరి చితులైన మాజీ ఎంపీ రాష్ట్ర సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మనమందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని గెలిపించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి వేణుగోపాల్, మున్సిపల్ పుర కౌన్సిలర్ ఎండి.సలీం, మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ- నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని గ్రామ దేవత ఈదమ్మ ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ పుట్టి ఈదప్ప మాట్లాడుతు రాబోవు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో మన ముదిరాజుల సత్తా చాటాలన్నారు. ఐక్యమత్యంగా ఉండి ముదిరాజుల ఐక్యత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వన్నాడి వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మెన్ పుట్టి ఈదప్ప, మేకల హనుమంతు, ముదిరాజ్ సంఘం మండల ప్రెసిడెంట్ కావలి మొగులప్ప, మండల ప్రధాన కార్యదర్శి నీలి వెంకట్రాములు, నీలి బాలరాజ్ కండక్టర్, చేపల వెంకటయ్య, బాపన్ పల్లి నరసింహులు, వి.సత్యనారాయణ, ఇండ్ల మైపాల్, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గుంతకండ్ల సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత



నవ తెలంగాణ- క్రిష్ణా

మండలంలోని గుడెబల్లూర్ గ్రామ రాష్ట్ర సరిహద్దున ఉన్న చెక్ పోస్ట్ వద్ద కేంద్ర సాయుధ బలగాలు,పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల నిబంధనలకు మించి నగదు తరలిస్తుండటంతో స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణ ఏఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఎన్నికల విధుల్లో భాగంగా బుధవారం రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రాయచూరు జిల్లా సింధనూర్ కు చెందిన ప్రవీణ్ గౌడ అనే వ్యక్తి కారులో తరలిస్తున్న రూ.98వేలు గుర్తించినట్లు తెలిపారు. అయితే నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలూ చూపకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని, ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేనియెడల ఆ నగదును సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపిస్తామని ఏఎస్ఐ తెలిపారు.

ఈద్గా దగ్గర పోలీస్ బందోబస్తు



నవ తెలంగాణ-నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువమ్మ గుట్ట ఈద్గా వద్ద గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీసులు బందోస్తు ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా పేట జిల్లాలోని ముస్లిం సోదరీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ పెట్రోలింగ్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ సోదరా భావంతో తమ పండగలు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఎలాంటి అవాంఛనీయ ఎవరిని కించపరిచే పోస్టులు చేయరాదని తెలిపారు. అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. రంజాన్ పండుగ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డిఎస్పీ ఎన్. లింగయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మహాత్మా జోతిబాపూలే జయంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతి రావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, మునిని వెంకటేశ్వ ర్లుతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు అహర్ని శలు శ్రమించిన మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎ.ఓ వీరబద్రప్ప, బీసీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియ దర్శిని, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ రమేష్ బాబు, డీవైఎస్ఓటీఎస్ ఆనంద్, కలెక్టరేట్, బీసీ వెల్ఫేర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో.. మహత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : మహత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను సీపీఐ(ఎం), సీఐటీయూ, కేవీపీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకను చేపట్టారు. ఉండవెల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ (ఎం) మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్య క్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు, సీపీఐ(ఎం) నాయకులు మద్దిలేటి, హమాలి యూనియన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం క్రిష్ణవేణిచౌక్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ బుచ్చిబాబు, బలరాముడు, ప్రేమ్ రాజు, రంగస్వామి, దొడ్డెన్న, అంజి, గోపాల్, నర్సింహ, వెంకట్ రాములు, గోపాల్, సురేష్, భంగి పరుష, కిష్టన్న, కార్తీక్ పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.నర్మదా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సింహా, నాయకులు స్వామి, వెంకటేష్, పరుశరామ్, ఆంజనేయులు, ఐద్వా నాయకులు జయమ్మ, గోవిందమ్మ, నర్సమ్మ, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాచర్లలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు, బీఎస్పీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్ ఏసు రాజు, బల్గెర గ్రామ సర్పంచ్, గట్టు మండల సర్పంచు ల సంఘం అధ్యక్షుడు బాస హనుమంతు నాయుడు, ఎంజి నరసింహులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏలియా, నాయకులు బాస్ గోపాల్ నాయుడు, బల్గేర గ్రామ మాజీ సర్పంచ్ సామేల్, తెలుగు బత్తలన్న, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రామకృష్ణ నాయుడు, గంగిమాను దొడ్డి గ్రామ మాజీ సర్పంచ్, బల్గెర గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు కురువ బజార న్న, బీఎస్పీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి బలిగేరి బండారి ఏసు రాజు, ముక్కేరన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అబ్రాము చెన్నయ్య, చిన్న సామే లు, సుదర్శన్, సురేష్, బద్దలయ్య, పెద్ద సామిల్, జార్జ్, తిప్పన్న, వీరన్న, చిన్న సామెల్, చెన్నయ్య బసప్ప, ప్రసన్న, బాబు, యువరాజు, సీమోను పాల్గొన్నారు.

అలంపూర్ : మండల కేంద్రంలో కేవీపీఎస్, ప్రజానాట్యమండలి, యూటీ ఎఫ్ ప్రజాసంఘాలు, సామాజిక సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి కె.నాగరాజు, బి.నరసింహ, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఆశన్న, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, నాయకులు మద్దిలేటి, నాగరాజు, రాజు, వెంకట్ రాముడు, ఆటో డ్రైవర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఐటిక్యాల : మండల పరిధిలోని చౌరస్తాలోని ప్రధాన కూడలిలో కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత పీడిత కులాల ఆత్మగౌరవ ప్రతి ఘటన దినంగా మహత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హిమాద్రి రవికుమార్, జేఏసీ నాయకులు భీమేష్, బహుజన సంఘాల నాయకులు డాక్టర్ ప్రేమ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్, ముదిరాజ్ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందసత్యం, ఉపాధ్యాయులు సురేష్, రాగన్న ప్రభుదాసు, లింగరాజు, ఆదాము, లక్ష్మన్న పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ కళా భవనంలో బలహీన వర్గాల దీన జన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషీవ లుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం లో హజమ్మ, విజయకుమార్, శరణప్ప, కృష్ణ, లింగప్ప, మాధవ్, అనిత, జే.నరసింహులు, పద్మమ్మ, జైపాల్, తయప్ప, డీకే నర్సింలు, రాజు, సూర్యకాంత్, మహేష్, కృతిక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తపస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా డీఈఓ కార్యాలయం దగ్గర గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తపాస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, తపాస్ నాయకుల రాములు, మాణిక్ ప్రభు, గుర్నాథ్ రెడ్డి, చంద్రకాంత్, వల్య నాయక్ తిరుపతి, విశ్వనాథ్ రెడ్డి, చిన్న నరసింహులు, తార్య విశ్వేశ్వర్, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉడుముల గిద్ద గ్రామంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విశ్రాంత ఉపాధ్యాయులు సాయన్న ఆధ్వర్యంలో గ్రామంలో యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు రఘుపాల్, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , సీపీఎం గ్రామ కార్యదర్శి ప్రకాష్, డివైఎఫ్ఐ నాయకులు భీమేష్, హన్మంతు,మల్లేష్, డిగోపాల్, భీంశప్ప, ఉషప్ప, గోవింద్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బిసి అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, సాంఘిక సంక్షేమ అధికారిని కన్యాకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు రేణుక, మంజుల, శివ, నరేష్, రాము, అజయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధన్వాడ : ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో మహత్మ జ్యోతిరావు పూలే విద్యాభివృద్ధి సంఘం అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జడల బాల్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నీరటి నరసింహులు నాయుడు ముదిరాజ్, నారాయణ పేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నీరటి నర్సిములు నాయుడు, ముదిరాజ్ మత్సపారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎంసత్యనారాయణ, రిటైర్డ్ టీచర్, ఎం.సత్యనారాయణ రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్, నాయకులు కావాలి రవి, ఎస్.రాజు, హరీష్ కుమార్, వీరేష్ కుమార్, రామాంజనేయులు, నారాయణ, కురుమన్న పాల్గొన్నారు.

మక్తల్ : మక్తల్ పట్టణంలో సామాజిక తత్వవేత్త మహత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతిని అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ దగ్గర ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కరెమ్ కుర్మయ్య అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు, బాబు జగ్జీవన్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఎలిగాండ్ల బాలప్ప, కాచువార్ రాజు మేస్త్రీ, కోశాధికారి విభిషన్, బీఆర్‌యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు జుట్ల రమేష్, చెన్నకేశవులు, చింటూ, నవీన్ కుమార్, హమాలి సంఘం నాయకులు జుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మండల కేంద్రంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దలు, మహత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ, అణగారిన కులాలకు విద్యను అందించేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొన్నారు.

నర్వ : ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని ప్రధానోపాధ్యాయులు యం. మల్లేశ్ అన్నారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకుని నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో పూలే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పూలే కమిటీ వ్యవస్థాపకులు యం.శంకర్, ప్రధానోపాధ్యాయులు మల్లేష్, గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కె.యన్.స్వామి, ఎం.నారాయణ రెడ్డి, గొల్ల మల్లేష్, డి.శ్రీనివాసులు, సత్యారెడ్డి, పి.నర్సిములు, డి.రాములు, కే.రాఘవేందర్ గౌడ్, పుల్లరి రాజు, బి.రవి కుమార్, పూలే కమిటీ సభ్యులు మ్యాతరి గోపాల్, ఉప్పరి రవి, ముస్టిపల్లి రామాంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు రాము, యువకులు ఎన్.నర్సింలు, కే.అనిల్, బి.శివశంకర్, ఎం.అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : కుల రహిత సమాజం కోసం పులి చేసిన కృషి మనవలేనిదని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో జ్యోతి బాపులే 197వ జన్మదినం సందర్భంగా టీవీవి ఆధ్వర్యంలో జ్యోతి బాపులే చిత్రపటాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి వి.శివకుమార్, రాజా గౌడ్, సి.రమేష్, సప్పటి చిన్న నరసింహ, లక్ష్మణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రిష్ణా : బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని కృష్ణ మండల ఎంపిపి పూర్ణిమా వెంకట్ రెడ్డి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బూషప్ప, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు సుభాష్, సంఘము కార్యకర్తలు నర్సిమహా, మహాదేవ్, శ్రీనివాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గద్వాలలో..



మక్తల్‌లో..



ఉండవెల్లిలో..



క్రిష్ణలో..



గట్టులో..



ఊట్కూర్‌లో..

ఘనంగా రంజాన్

నవ తెలంగాణ-ఊట్కూర్

పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని ఊట్కూర్ మండలంలోని గ్రామాలలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా దగ్గర లో ఉన్న పూర్వకుల సమాధుల దగ్గర వెళ్లి దురిదే షరీఫ్ పాటించారు. చిన్న పొర్ల గ్రామ ఈద్గా దగ్గర వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని నీళ్ల త్రాగడానికి ముస్లింలు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

రంజాన్ పండుగ పురస్కరించుకుని మండల కేంద్రమైన ఊట్కూరులో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన తర్వాత ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి. కొక్కు లింగం. కో క్కు శంకర్. ఓబులాపూర్ వెంకటేష్ గౌడ్ మల్లేపల్లి అశోక్. చంద పురం రవికుమార్.మో ట్కర్ మోహన్ రెడ్డి. అజీమ్ శివరామరాజు. జలాల్ .దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : మక్తల్ పట్టణంలో ముస్లింలు ఈద్గ వద్ద ఈద్ ప్రార్థనలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇస్లామిక్ పవిత్ర మాసమైన రంజాన్ ముగింపు సందర్భంగా ఈ పండగను జరుపుకుంటారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈద్గా దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు ముగిసాక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు



క్రిష్ణా : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల పరిధిలోని ఆయా గ్రామాలల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమములో అబ్దుల్ ఖాదర్, సద్దాం హుస్సేన్, షేక్ సర్ఫరాజ్, కథల్ హుస్సేన్, అనీఫ్, రియాజ్ అలీ, మౌలాలి, యాకోబు అలీ తదితరులు ఉన్నారు.

ఉండవల్లి : ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనగ నిర్వహించారు. గురువారం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉత్సవాలను ముగించారు సోదర భావనతో అందరూ కలిసిమెలిసి మతాలకతీతంగా జరుపుకునే పండుగలు రంజాన్ ప్రధానమైనదని మత పెద్ద గుళ్ళు బోధించారు. ఈ ఉత్సవాల్లో చిన్నల్లు పెద్దలు సైతం ప్రత్యేక ప్రార్థనలు చేసి పేదలకు దానధర్మాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ధరూరు : ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులకు, రంజాన్ ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు విరమించి, గురువారం పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బాటలో నడుస్తూ, సమాజంలో పేదల ఆకలి బాధలు తెలుసుకుని,దాన ధర్మాలు చేస్తూ, దయాగుణం సేవ, శాంతి తో ముందుకు వెళ్లడం గొప్ప విషయమని అన్నారు. ఈద్ ను ముస్లింలు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





